మహ్మద్‌నగర్‌లో కేసీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జడ్పీ వైస్‌పర్సన్ దఫేదార్ శోభ తదితరులు

ఉద్యమ నేత జన్మదినం
ఊరూరా సంబురం

■ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదానాలు ■ కేక్ కట్ చేసిన బీఆర్ఎస్ నాయకులు ■ దవాఖానల్లో రోగులకు పండ్లు పంపిణీ

నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఫిబ్రవరి 17: తెలంగాణ రాష్ట్ర సాధకుడు, మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలను జిల్లావ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. జన్మదిన సంబురాలు అంబరాన్ని అంటాయి. బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. దవాఖానల్లో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఆలయాల్లో పూజలు చేసి కేసీఆర్ వందేండ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతున్ని ప్రార్థించారు. అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, కేసీఆర్, పార్టీ అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్ర కల సాకారం అయ్యిందని అన్నారు. కేసీఆర్ నిండు నూరేళ్లు బతకాలని ఆకాంక్షించారు.

పిట్లంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిలో కేక్ కట్‌చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జుక్కల్‌లో..

బిచ్కుందలో..

డోంగ్లీలో..

రామారెడ్డిలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులకు బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేసిన నాయకులు

చిన్నమల్లారెడ్డిలోని చైతన్య విద్యానికేతన్ హైస్కూల్‌లో మొక్కలు నాటుతున్న కరస్పాండెంట్ ఆనంద్, విద్యార్థులు

బోర్లం గ్రామంలో..

నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

అక్కాపూర్ లో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎల్లారెడ్డిలో రోగులకు పండ్లను పంపిణీ చేస్తున్న నాయకులు

కేసీఆర్ నిండు నూరేళ్లు బతకాలి

కామారెడ్డిలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్, తదితరులు

కామారెడ్డి, ఫిబ్రవరి 17 : బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ నిండు నూరేళ్లు బతకాలని, ఆయన సేవలు రాష్ట్రానికి, దేశానికి అవసరమని మాజీ ఎమ్మెలే గంపగోవర్ధన్ అన్నారు. కామారెడ్డిలోని గాంధీ గంజ్ ఆవరణలో కేసీఆర్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. 70 కిలోల కేక్‌ను మాజీ ఎమ్మెల్యే కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కామారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఇటీవల బస్వాపూర్‌లో జరిగిన ఘటనలో బీఆర్ఎస్ పార్టీ యువ కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకులు చేయిచేసుకున్నారని అన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, కార్యకర్తలు ఓపికగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్, సీనియర్ నాయకుడు నిట్టు వేణుగోపాల్ రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న సెన్సార్ బోర్డు మెంబర్ రామకృష్ణాగుప్తా

కామారెడ్డి మండలం దేవునిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మీసాల నితిన్‌కుమార్ నవంబర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి కేసీఆర్ జన్మదినం సందర్భంగా రూ.2 లక్షల 50 ఆర్థికసాయాన్ని సెన్సార్ బోర్డు మెంబర్ రామకృష్ణాగుప్తా శనివారం అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీపతియాదవ్, శ్రీను, రాజు పాల్గొన్నారు.

కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలి

నాయకులకు కేక్ తినిపిస్తున్న డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి

బాన్సువాడ టౌన్, ఫిబ్రవరి 17: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి అన్నారు. బాన్సువాడలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద కేసీఆర్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గంగాధర్, రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ అంజిరెడ్డి, మండల సీనియర్ నాయకులు దొడ్ల వెంకట్‌రాం రెడ్డి, ఎజాస్, ఆత్మకమిటీ చైర్మన్ మోహన్‌నాయక్, శ్రీధర్, వాహబ్, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శబరిమలలో షిండే పూజలు

శబరిమల అయ్యప్ప స్వామి సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

నిజాంసాగర్, ఫిబ్రవరి 17: బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా శనివారం జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే శనివారం కేరళ రాష్ట్రంలోని శబరిమలై అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ కేసీఆర్ ఆయురారోగ్యాలతో చిరకాలం ప్రజాసేవలో కొనసాగేలా ఆశీర్వదించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట నాయకులు సాయాగౌడ్ తదితరులు ఉన్నారు.

బాన్సువాడ డీఎస్పీగా సత్యనారాయణ

బాన్సువాడ, ఫిబ్రవరి 17 : బాన్సువాడ డీఎస్పీగా సత్యనారాయణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో బాన్సువాడ డీఎస్పీగా విధులు నిర్వహించిన జగన్నాథరెడ్డిని హైదరాబాద్‌లోని ఏసీబీ విభాగానికి బదిలీ చేయగా, డీఎస్పీ ఇంటలిజెన్స్ విభాగంలో విధులు నిర్వహించారు. సత్యానారాయణ బాన్సువాడ డీఎస్పీగా విధుల్లో చేరారు. ప్రతి ఒక్కరూ శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు.

కరపత్రాల ఆవిష్కరణ

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు

బాన్సువాడ టౌన్, ఫిబ్రవరి 17 : పట్టణంలోని సంగమేశ్వర కాలనీలో నూతనంగా నిర్మించిన కనకదుర్గాదేవి ఆలయంలో దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను జ్ఞాన సరస్వతీ ఆలయ ధర్మకర్త శంభురెడ్డి సతీమణి పరిగె ప్రేమల శనివారం ఆవిష్కరించారు. ఈ నెల 19 నుంచి 23 వరకు విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సరిత, ఆలయం అర్చకుడు సంతోష్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు సత్యనారాయణ గుప్తా, నర్సగొండ, రాజు, శివ, తుకారాం, విజయ్, శ్రీనివాస్, విఠల్, సాయిలు, మొగులయ్య, గంగాధర్, మాలధారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్

విద్యార్థిని అభినందిస్తున్న పాఠశాల సిబ్బంది

రాజంపేట్, ఫిబ్రవరి 17, జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. గంటపాటు నిర్వహించిన పరీక్షలో రాజంపేటలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రణీత్ ప్రథమ స్థానం, తలమడ్ల లోని ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి అజయ్ ద్వితీయ స్థానం సాధించారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు ఈశ్వర్ జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో విజ్ఞానశాస్త్ర ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, చక్రపాణి, సాయిరెడ్డి, రమేశ్‌గౌడ్, జైపాల్ రెడ్డి, జబ్బార్ సిద్ధిఖ్, త్రివేణి, శ్రీవిద్య, ఆంజనేయులు, రేణుకా దేవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

భిక్కనూరు, ఫిబ్రవరి 17 : పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువుల పెంపకానికి రుణాలు అందజేయనున్నట్లు మండల పశు వైద్యాధికారి దేవేందర్ తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదిక లో శనివారం రైతులకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాడిరైతులు గొర్రెలు, మేకలు, పందులు కొనుగోలు చేసేందుకు సబ్సిడీ రుణాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏడీఏ అపర్ణ, ఏవో రాధ, కెనరా బ్యాంకు మేనేజర్, ఏఈవో వినోద్‌గౌడ్, రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడిగా నౌసీలాల్

మాచారెడ్డి, ఫిబ్రవరి 17 : కాంగ్రెస్ పార్టీ మాచారెడ్డి మండలాధ్యక్షుడిగా బంజపల్లి గ్రామానికి చెందిన నౌసీలాల్‌ను, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చుక్కాపూర్ గ్రామానికి చెందిన మినుకూరి బ్రహ్మానందరెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా ఇరువురిని కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లో ప్రతిఇంటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి తమ వంతుగా కృషి చేస్తామని అన్నారు.

పంటల పరిశీలన

గాంధారి/బీబీపేట్, ఫిబ్రవరి 17: మండలంలోని పొతంగల్ కుర్దు, తిమ్మాపూర్ గ్రామాల శివారుల్లో రైతులు సాగుచేస్తున్న పంటలను మండల వ్యవసాయాధికారి నరేశ్ శనివారం పరిశీలించారు. మక్కజొన్న, జొన్న పంటలను పరిశీలించిన ఆయన.. మక్కజొన్నకు కాండం తొలుచు, కత్తెర పురుగు ఆశించినట్లు గుర్తించారు. వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను వివరించారు. ఏఈవో షోయబ్ అహ్మద్, రైతులు ఉన్నారు. బీబీపేట్ మండల కేంద్రంలో సాగుచేస్తున్న వరి పంటను ఏఈవో రాఘవేంద్ర శనివారం పరిశీలించారు. పంటలో కాండం తొలుచు పురుగు గుర్తించి, నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. పలు అంశాలపై రైతులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి


సరస్వతి చిత్రపటానికి పూజలు చేస్తున్న సిబ్బంది

బాన్సువాడ, ఫిబ్రవరి 17 : విద్యార్థులు కష్టపడి కాకుండా, ఇష్టపడి చదవాలని బాన్సువాడ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జయకుమారి అన్నారు. కళాశాల వార్షికోత్సవం, క్రీడా దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో కలిసి సరస్వతీ ఫొటోకు పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440-All

ప్లాట్లు కొనబడును

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును

★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

PLOT FOR SALE

★4 లక్షలకు 605 గజాలు కొంటే, ఎల్కట్రిక్ స్కూటర్ ఫ్రీ. ఈరోజే బుక్ చేయండి... గోవా టూర్ ఫ్రీగా వెళ్లండి. EMI రూ. 10,000/- ప్రతినెల లక్కీ డ్రాలో 121 గజాల ప్లాట్ ఫ్రీ. 9059354936.
NT-96617

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అల్పాహారం కోసం ఆర్థిక సహాయం

రామారెడ్డి, ఫిబ్రవరి 17: మండలంలోని పోసానిపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్సెస్సీ విద్యార్థుల అల్పాహారం కోసం గ్రామానికి చెందిన గీరెడ్డి రవీందర్‌రెడ్డి రూ.15వేల ఆర్థిక సహాయాన్ని హెచ్ఎం శ్రీనివాస్‌కు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, వీడీసీ అధ్యక్షుడు చాకలి సాయిలు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచులకు సన్మానం

పిట్లం, ఫిబ్రవరి 17: మండలంలో బీఆర్ఎస్‌కు చెందిన మాజీ సర్పంచులను ఆ పార్టీ నాయకులు శనివారం పిట్లంలో ఘనంగా సన్మానించారు. ఐదేండ్లపాటు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించారని వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అన్నారం వెంకట్‌రాంరెడ్డి, జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వాసరి రమేశ్, నాయకులు విజయ్, జగదీశ్, నర్సాగౌడ్, రహిమతుల్లా, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

దోమకొండ, ఫిబ్రవరి 17 : మండలంలోని అంచనూర్ గ్రామానికి చెందిన నందు మొబైల్ ఫోన్ దోమకొండ బస్టాండ్ వద్ద పోయింది. వెంటనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్సై గణేశ్ సీఈఐఆర్ యాప్ ద్వారా పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను గుర్తించి, స్వాధీనం చేసుకుని బాధితుడికి శనివారం పోలీస్ స్టేషన్‌లో అందజేశారు.

ఘనంగా రథోత్సవం, అగ్నిగుండాలు

అగ్నిగుండంలో నడుస్తున్న భక్తులు

నిజాంసాగర్, ఫిబ్రవరి17: జుక్కల్ మండలంలోని కౌలాస్‌లో వృషభలింగ శివాచార్య సంస్థాన్ మఠంలో వసంత పంచమి, రథ సప్తమి ఉత్సావాలను మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించా రు. శివాచార్య మఠాధిపతి బసవలింగ శివాచార్య మహరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాల్లో శనివారం రథోత్సవం, అగ్నిగుండం కార్యక్రమాలు అంగరంగవైభవంగా కొనసాగాయి. మహదేవ్ మందిరం దగ్గర నిర్వహించిన అగ్నిగుండంలో భక్తులు నిప్పురవ్వలపై నడిచి తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం మఠం సంస్థానం నుంచి మాధవ్ మందిరం వరకు రథోత్సవం కొనసాగింది. భజన, సంకీర్తనలు, నృత్యాలు, కన్నడ, మరాఠి, తెలుగు సంప్రదాయ పాటలతో శివసత్తుల వేష ధారణలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం మఠాధిపతులు బసవలింగ శివాచార్య మహరాజ్, మల్లికార్జున మహరాజ్, శంకరలింగ శివాచార్య మహరాజ్ ప్రవచనాలు కొనసాగాయి. భక్తులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మనుషుల్లో ప్రేమ భావాలు, మానవతా దృక్పథం పెంచుకుంటేనే ధర్మరక్షణ సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గంగారాం, వైస్ ఎంపీపీ ఉమాకాంత్ దేశాయ్‌తో పాటు మూడు రాష్ట్రాల భక్తులు పాల్గొన్నారు.

బాలికల భద్రతే షీ టీం లక్ష్యం

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 17: బాలికల భద్రతే షీ టీం లక్ష్యమని పోలీసులు అన్నారు. ఎల్లారెడ్డి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో శనివారం ఏర్పాటుచేసిన అవగాహన సమావేశంలో వారు మాట్లాడారు. మహిళలు, బాలికలను ఎవరైనా వేధించినా, ఇబ్బందికరంగా వ్యవహరించినా, అసభ్యంగా మాట్లాడినా వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 100, 181కు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో షీ టీం పోలీసులు సుప్రజ, శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మౌనిక, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు సబావత్ వినోద్ పాల్గొన్నారు.

మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు

దాబా హోటల్‌లో ఫ్లెక్సీని ఏర్పాటు చేస్తున్న పోలీసులు

గాంధారి, ఫిబ్రవరి 17: దాబా హోటళ్లలో మద్యం విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఆంజనేయులు హెచ్చరించారు. దాబాలతోపాటు హోటళ్లలో మద్యం విక్రయించవద్దని, మద్యం తాగేందుకు అనుమతి ఇవ్వొద్దని తెలుపుతూ పోలీసు శాఖ ఆధ్వర్యంలో తయారు చేయించిన ఫ్లెక్సీలను శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేయించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట పలువురు కానిస్టేబుళ్లు, హోంగార్డులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బీబీపేట్, ఫిబ్రవరి 17 : మండలంలోని యాడారం గ్రామానికి చెందిన వడ్ల సంగమేశ్వర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని శనివారం మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. సుద్దాల నర్సవ్వను పరామర్శించారు. ఆయన వెంట జడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఎంపీపీ బాలమణి, ఎంపీటీసీ రవి, మాజీ సర్పంచ్ వెంకట్‌రావు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.